THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 | 100092 | సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంపుటి: 18 నంచిక: 306 ** హైద్రాబాద్, గురువారం, 23-12-1965 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిచాపీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

ఇస్లామ్ రాజ్యాల కూటమి నిర్మాణం

కైరో, డిసెంబర్ 22

ఇస్లామ్ రాజ్యాల కూటమిని ఏర్పరచడానికి కొన్ని పశ్చిమ ఆసియా రాజ్యాలు తీవ్రముగా ప్రయత్నము చేస్తున్నటుల రాజకీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈమధ్య ఇరాన్ రాజును కలసిన సౌదీ అరేబియా రాజు ఫయిజల్ ఈప్రతిపాదనను చర్చించాడు. పాకిస్తాన్ గూడా ఈకూటమి నిర్మాణాన్ని వాంఛిస్తున్నది. పశ్చిమ ఆసియాలో కమ్యూనిజము నిరోధము పేరుతో ఈకూటమిని ఏర్పరచబోతున్నా ఇది ప్రధానముగా నాసర్ నాయకత్వానికి వ్యతిరేకముగా ఏర్పరచబడుతున్నది. ఆంగ్లో అమెరికన్ వర్గము ఈకూటమికి నాయకత్వము వహించడానికి సౌదీ అరేబియాను ప్రోత్సహిస్తున్నది.

జనవరి 15 నుండి నగరంలో రేషనింగ్

ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ 81వ వార్షిక సమావేశానికి ఇచ్చట రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టాభిరామ్ విచ్చి 80వ తేదీన ప్రారంభోత్సవముచేశారు.

ఈనెలాఖరుకు కార్డుల పంపిణీపూర్తి

జంటనగరాలకు నెలసరి 15వేల టన్నుల ధాన్యం అవసరం అవుతుందని రేషనింగ్ డైరెక్టర్ వెల్లడి

హైదరాబాదు, డిసెం 22

హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్ జనవరి 15 ప్రాంతాలనుండి అమలుపరచబడుతుంది. రేషన్ కార్డులు పంపిణీచేయడం 26 వ తేదీ ఆదివారం నుండి ప్రారంభమై నెలాఖరుకు పూర్తి చేయబడుతుంది

రేషనింగు శాఖ డైరెక్టరు గులాం దస్తగిర్ ఖురేషి నేడు విలేఖరుల గోష్ఠిలో ఈ విషయాలు వెల్లడించారు.

కాయకష్టం చేసుకొని జీవించే వర్గాలవారికి ఎక్కువ బియ్యం కోటా ఇవ్వబడుతుంది. పండ్లు ఇతర రకాల ప్రత్యామ్నాయాహార పదార్థాలు తీసుకొని గడుపుకోగలిగే ఉన్నతాదాయవర్గాల వారికి తక్కువ బియ్యం కోటాఇస్తారు. చక్కెర మాత్రం అదాయం ప్రాతిపదికపై నిర్ణయిస్తారు. అనగా రు. 200 అంతకుమించి నెలసరి ఆదాయం కలవారికి ఆరు కిలోల బియ్యం రెండు కిలోల గోధుమ రు. 200 లోపు నెలసరి ఆదాయం కలవారికి 8 కిలోల బియ్యం రెండు కిలోల గోధుమ ఇవ్వబడుతుంది.

రేషనింగ్ శాఖ డైరెక్టరు ఈ విధానాన్ని నేడు విపులపరుస్తూ రేషనింగు అమలుపరచండే మరో నగరం విశాఖపట్నంలో ప్రాథమికమైన పనులన్నీ పూర్తి అయ్యాయనీ అక్కడ ఏ తేదీనుండి రేషనింగు ప్రవేశపెట్టేది తరువాత ప్రకటిస్తామనీ తెలిపారు.

రేషనింగు అమలుపరచే ఏర్పాట్ల నిమిత్తం అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయటేనీ వివిధ శాఖలనుండి సిబ్బందిని తెప్పించి కుటుంబాల సర్వులు వివరాల సేకరణ, కార్డుల పంపిణీ కార్యక్రమాలు పూర్తి చేయించబడుతున్నాయనీ దస్తగిర్ ఖురేషీ తెలిపారు.

జంటనగరాలకు దాదాపు నెలకు 15 వేల టన్నుల ధాన్యం కావాల్సి ఉంటుందని ఆయన అంచనావేశారు.

రేషనింగుకై హైద్రాబాద్ నగరం రెండు జోన్లు చేయబడుతుంది. ఒకటి మలక్‌పేట రెండవది ఖయిర్తాబాద్ జోన్. ఒక్కొక్క జోన్‌లో నాలుగు సర్కిల్‌లు ఉంటాయి. మలక్‌పేట జోనులో మలక్‌పేట అసీఫ్ నగర్, హిమాయత్ నగర్, (శాలీమహల్ హోటల్ వైపు) గుల్జార్ హౌస్ సర్కిల్‌లు, ఖయిర్తాబాద్ జోనులో ఖయిర్తాబాదు, హిమాయత్ (ఉద్దూ హాలు వైపు) సోమాజిగూడా, అసిఫ్ నగర్ సర్కిల్‌లు ఉంటాయి. సికింద్రాబాద్ జోనులో నాలుగు సర్కిల్‌లు ఉంటాయి. సరోజినీదేవిరోడ్ ప్రాంతములో రెండు సర్కిల్‌లు మోండా మార్కెట్ లో ఒకటి లాల్ పేటలో మరొకటి సర్కిల్ ఉంటాయి. ప్రతిసర్కిల్ ఆఫీసుకు ఒక అసిస్టెంట్ రేషనింగు ఆఫీసర్ ఉంటాడు. ఇతనిది తహసిల్దార్ క్యాడరు. ఆరుగురు రేషనింగు ఇన్స్పెక్టర్లు వలుగురు ఎంక్వయిరీ ఇన్స్పెక్టర్లు మొత్తము నగరానికి చీఫ్ రేషనింగు ఆఫీసర్ ఒక చీఫ్ ఇన్స్పెక్టరు ఉంటారు.

ఇప్పుడున్న సరఫరా దుకాణాలు కాక మరో 200 మంది కొత్త రేషన్ దుకాణాలు తెరవవలసి రావచ్చు. ఒక్కొక్క దుకాణం క్రింద 550 లేక 600 రేషన్ కార్డు హోల్డర్లు రిజిష్టరు చేయబడుతారు హైదరాబాద్ నగరానికి రెండువేలకు సరిపోను బియ్యం గోధుమనిల్వలు ఇప్పుడున్నాయి.

జిల్లాలో గ్రామీణములలో పండే ధాన్యాన్ని తమ గ్రామాలనుండి తెచ్చుకోదలచే నగర వాసులకు 52 వారాలకై రేషను పర్మిటును ప్రభుత్వం ఇస్తుంది. అలాటివారికి వారి రేషన్ కార్డులపై అవసర ధాన్యాలు ఇవ్వబడవు.

చురుగ్గా సాగుతున్న ఎగ్జిబిషన్ ఏర్పాట్ల వివరాలు

హైదరాబాదు, డిసెం 22

నగరంలో జనవరి మొదటితేదీనుండి ప్రారంభంకానున్న అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి దాదాపు 2 వేలమంది కార్మికులు వివిధ కట్టడాల నిర్మాణాలని పూర్తి చేయడానికి పనిచేస్తున్నారు. ఈసారి ప్రదర్శనంలో 1,400 స్టాల్స్‌కు ఏర్పాటు చేశారు.

రాష్ట్ర విద్యాశాఖవారు సాంకేతిక వృత్తి విద్యకు సంబంధించిన శిక్షణలను ఇతర కార్యక్రమాలనుతెలిపే బృహత్ ప్రదర్శనను ఏర్పాటుచేస్తున్నది ప్రతి సారిలాగానుండా ఈసారి ప్రదర్శనంలో చాలా మార్పులు చాలోతున్నాయి. ఎగ్జిబిషను అధికారులు కొన్ని శాఖల కోసం శాశ్వతంగా పెవిలియన్‌లను నిర్మించి పెడుతున్నారు. ఈసారి వ్యవసాయశాఖవారు పెరటితోటల పెంపకం గురించి ప్రత్యేకంగా ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నారు.

డిఫెన్స్‌స్టాల్స్‌లో పాటు పంచవర్ష ప్రణాళిక కృషిని చిత్రీకరించే మరో ప్రత్యేక స్టాలును కూడా నిర్మిస్తున్నారు. రక్షణస్టాల్‌లో పాక్-భారత్ సంఘర్షణలను చిత్రించే వివిధ ఫొటోలను ప్రదర్శిస్తారు.

ఎప్పటిలాగానే స్త్రీలకోసం జనవరి 17, 20, 27 ఫిబ్రవరి 3 8 తేదీలలో స్త్రీల ప్రత్యేకరోజు వుంటుంది,

పశు ప్రదర్శన 16, 17 జనవరి, కోళ్ళప్రదర్శన 27, 28, 29 జనవరి, కుక్కల ప్రదర్శన 22, 23 జనవరి, పిల్లలదినం 31 జనవరి, హార్టికల్చర్ 1, 2 ఫిబ్రవరినాడు వుంటాయి.

పాకిస్తాన్‌కు ఇండోనీషియా సబ్‌మెరీన్‌లు, జలాంతర్గాములు

న్యూఢిల్లి, డిసెం 22

ఇండోనీషియా పాకిస్తాన్‌కు రష్యన్ తయారీ రెండు జలాంతర్గాములను, వాలుగు టారపెడోలను ఇచ్చినటుల లండన్ టైమ్స్ పత్రిక తెలిపింది.

ఈమధ్యకాలంలో రెండు ఫ్రిగేట్ నౌకలలో తీరాలు ప్రయోగించే క్షిపణులు ప్రయోగించే సౌకర్యాలు కలిగి కొత్తవి ఇండోనీషియా నుండి కరాచీ రేవుకు ఇచ్చేశారని కొన్ని వార్తలు అయినవి.

కర్నూలు జిల్లాలో కాటుక నివారణ పనులు

రు. 5 లక్షల మంజూరీ

కర్నూలు, డిసెం 22

కర్నూలు జిల్లాలోని ఆలూరు, మార్కాపురం తాలూకాలు కాటక పరిస్థితులు ఏర్పడిన ఇతర ప్రాంతాలలో సహాయక చర్యలు ప్రారంభించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు. 5 లక్షలు మంజూరు చేసింది.

జిల్లా పరిషత్తు చైర్మన్ విజయ శాంకర్‌రెడ్డి ఈసమాచారాన్ని వెల్లడి చేశారు ఆలూరుతాలూకాలో లారీల ద్వారా ప్రజలకు కుంచినిటిని చేరవేయడానికి 25 వేల రూపాయలు అలాట్ చేయబడినవి. కర్నూలు జిల్లాలోని 17 గ్రామాలకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించడానికై రు. 45 లక్షల వ్యయముతో కొండుకున్న సమగ్ర పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని దీనికి త్వరలో మంజూరీ లభించవచ్చని శ్రీ విజయభాస్కర రెడ్డి అన్నారు.

పోర్చుగల్ పై ఆంక్షలు విధిస్తూ సమితి తీర్మానం

అది అనుసరిస్తున్న వలస విధానానికి జనరల్ ఎసెంబ్లీ ప్రతీకారచర్య

ఐక్యరాజ్యసమితి, డిసెం 22

అంగోలా, మొజాంబిక్ పోర్చుగీస్ గినియా దేశాలకు పాతత్వమీయటానికి పోర్చుగల్ నిరాకరించినది కనుక సత్యదేశాలన్నీ ఆ దేశంతో రాయభార, ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలని ఐక్యరాజ్యసమితి జనరల్ ఎసెంబ్లీ సభ్యదేశాలకు పిలుపునిచ్చింది.

ఈతీర్మానానికి అనుకూలముగా 66 ఓట్లు, వ్యతిరేకంగా 25ఓట్లువచ్చాయి 15మంది ఓటింగులో పాల్గొనలేదు.

పోర్చుగల్‌కు అందిస్తున్న సైనిక సాయాన్ని వలస ప్రజల స్వాతంత్ర్య పోరాటాలను అణచుటకు ఉపయోగిస్తుంది కనుక, అదేలాగ, వాటో సభ్యదేశాలేవీ, పోర్చుగల్‌కు ఆయుధోత్పత్తులు పంపవలదని కూడా జనరల్ ఎసెంబ్లీ విజ్ఞప్తి చేసింది.

ఐక్యరాజ్యసమితి, పోర్చుగీసువల వలస స్వాతంత్ర్య ఆకాంక్షని అణచివేస్తుంది పోర్చుగల్ వలస విధానాన్ని నిరసించింది. విదేశీయులను తన కాలనీలకు రానిచ్చే విధానం, కాలనీల ప్రజలయెడల పోర్చుగల్ అనుసరిస్తున్న విధానం, స్థానికజాతుల ఆర్థిక,సాంఘిక హక్కులకు భంగకరంగా ఉన్నాయని ప్రకటించింది.

బర్మా అధ్యక్షులు నీవిన్‌తో భారత ప్రధాని చర్చలు

ఫలప్రదంగా ఉన్నట్లు వివరణ

రంగూన్, డిసెంబరు 22

బర్మా విప్లవ సమితి అధ్యక్షులు నీవిన్‌తో తాను జరిపిన సంప్రదింపులు ఫలప్రదమైనట్లు భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చెప్పారు.

బర్మాలో భారత రాయబారి శ్రీ ఆర్. డి. కటారి ప్రధాని గౌరవార్థం చేసిన విందు సందర్భంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇంతవరకూ తాము అంతర్జాతీయ సమస్యలనే చర్చించామని,ఉభయ దేశాల మధ్యనున్న సమస్యలను చర్చించలేదని ప్రధాని చెప్పారు

తాష్కెంట్ సమావేశాల ప్రస్తావన వచ్చిన సందర్భంలో శ్రీ శాస్త్రి తాము శాంతిమార్గతతో అచ్చటికి వెళ్ళుతున్నట్లు చెప్పారు.

విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నిన్న రాత్రి ఢిల్లీకి బయలుదేరారు. అచ్చటినుండి వీరు తాష్కెంట్ వెళ్ళుతారు. డిసెంబర్ 8 వ తేదీన ప్రధాని తాష్కెంట్ చేరుతారు.

ఉభయదేశాల విదేశాంగ మంత్రుల సమావేశ సందర్భంలో ఆగ్నేయ ఆసియా సమస్యలు, ముఖ్యంగా వియత్నాం, సింగపూర్ సమస్యలు చర్చకు వచ్చినట్లు సర్దార్ స్వరణ్ సింగ్ చెప్పారు.

తాష్కెంటులోని భారతీయుల సమస్యలను కూడా చర్చించినట్లు అవి ఉపయోగకరంగా ఉన్నట్లు కూడా భారత విదేశాంగ మంత్రి చెప్పారు.

కొరియా దేశైక్యతకు సమితి విజ్ఞప్తి

రాజకీయ సమితిచే తీర్మానం ఆమోదం

ఐక్యరాజ్యసమితి, డిసెం 22

కొరియాను ఐక్యముచేసి, అచ్చట ప్రజాస్వామిక పద్ధతుల్లో ఎన్నికలు ఏర్పాటు చేయుటలో సహకరించమని ఐక్యరాజ్యసమితి రాజకీయ సమితి ఉత్తర కొరియాకు విజ్ఞప్తి చేసింది.

ఈవిజ్ఞప్తి తీర్మానానికి అనుకూలముగా 62 ఓట్లు, ప్రతికూలముగా 12 ఓట్లు వచ్చాయి; 29 మంది ఓటింగులో పాల్గొనలేదు. ఈతీర్మానాన్ని శాంతియుత పద్ధతులద్వారా సాధించాలని ఈ తీర్మానము పేర్కొన్నది.

రష్యాఅనుచర దేశాలూ, క్యూబా, అల్జీరియా ఈ తీర్మానానికి ప్రతికూలముగా ఓటు చేశాయి.

షాజహాన్, ఔరంగజేబ్, అక్బర్ లనాటి నాణాలు

మహారాష్ట్ర గ్రామాలలో లభ్ది

న్యూఢిల్లీ, డిసెంబర్ 22

మహారాష్ట్రలో అకోలా జిల్లాకు చెందిన ధరంగాంవ్ అను గ్రామములో షాజహాన్, ఔరంగజేబ్, అక్బర్ చక్రవర్తుల హయాములనాటి వెండి, బంగారు నాణాలు - మొత్తము 468 నాణాలు - ఇటీవల దొరికాయి. జహాంగీర్, ఔరంగజేబ్, మహ్మద్‌షాల నాటి మరో 18 వెండి నాణాలు అహ్మద్ నగర్ జిల్లా పార్నర్ తాలూకా ప్రాంతాలలో లభించాయి. పాతలం రెండోభాగం రెండు ప్రతులు, ఒక బెల్జియన్ కాంగో నాణెం, 76 సమూహ నాణాలు కూడా ఆ జిల్లా నౌహా అను గ్రామములో బయట పడ్డాయి.

ఆయుధాల ఉత్పత్తిలో దేశం దాదాపు స్వయం సమృద్ధం

శ్రీ కొత్త రఘురామయ్య వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 22

భారతదేశము ఆయుధాల, మందుగుండు సామగ్రి ఉత్పత్తి విషయంలో దాదాపు స్వయము సమృద్ధిగా ఉండే స్థితికివచ్చిందని, ఈఅభివృద్ధి శేషుస్వదేశములోని ఆర్డినెన్స్ ఫాక్టరీలకు దక్కుతుందని నేడు ఇక్కడ ప్రసంగిస్తూ సరఫరా, సాంకేతిక అభివృద్ధి శాఖ కేంద్ర మంత్రి శ్రీ కె. రఘురామయ్య ప్రకటించారు.

ఢిల్లీనుండి ఈ ఉదయమే ఇక్కడికి కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య తోపాటు వచ్చిన శ్రీ రఘురామయ్య పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ పై అంశాన్ని వెల్లడించారు ఈ ఉభయ కేంద్ర మంత్రులు సర్కార్ జిల్లాలలో పర్యటించే నిమిత్తము ఢిల్లీనుండి వచ్చారు.

కొన్ని ప్రధానమైన వస్తువుల ఉత్పత్తిలో పైకి మనదేశము స్వయం సమృద్ధి కావలసిన అవసరము ఉంది. లేని పక్షములో ప్రతి విదేశీ ఆర్థికసహాయముతోపాటు అయాదేశాలు విధిస్తున్న కొన్ని ఆంక్షలకు లోను కావలసివచ్చే ప్రమాదం వున్నదని శ్రీ రఘురామయ్య వివరించారు.

ఒక ప్రశ్నకుసమాధానమిస్తూ బిటన్ నుండి మనదేశానికి ఆయుధాల సరఫరా సంతృప్తికరంగా జరుగుతుందా లేదా అనే అంశంపై తాను ఇప్పుడు ఏమీచెప్పలేనని అన్నారు. పార్లమెంటులో ఇంతకుముందు తాను అసలు పరిస్థితి గురించి ప్రకటనచేసిన తర్వాతనుండి సరఫరా స్థితి ఏమీ మెరుగుకాలేదని ఆయన స్పష్టీకరించారు,

బిటన్, అమెరికాలు తమ ఆర్థిక సహాయాన్ని నిలిపివేయడంతోపాటు ఆయుధాల ఉత్పత్తికి కావలసిన లోహాన్ని కూడా నిలిపివేశాయి. దేశీయ రెండు మూడు మాపాలనుండి విజయవంతంగానే ఉత్పత్తికి ఉపయోగిస్తున్నారు. దిగుమతుల ఖర్చుల మిగులు అదివల్ల వివిధ పరిశ్రమలనుండి ప్రస్తుతం అధికంగా డబ్బు మిగులుతూ వుందని శ్రీ రాఘురామయ్య వెల్లడించారు.

దహోమీలో మళ్ళీ సైనిక విప్లవం

కోటోనోవ్ (దహోమీ), డిసెంబరు 22

దహోమీ సైన్యము నేడు మళ్ళీ విప్లవము జరిపింది. రెండు నెలలలో ఇలా దహోమీ సైన్యము రాజకీయ వ్యవస్థా వైఫల్యాన్ని తప్పించడానికి విప్లవము పాల్గొనడము రెండోసారి. గత రెండు సంవత్సరాలలో చూస్తే ఇది దహోమీ సైన్యము జరిపిన మూడో తిరుగుబాటు అవుతుంది.

దహోమీ మాజీ ప్రధాని పశ్చిమ ఆఫ్రికా రాజ్యము సేవాని జనరల్ స్టాఫ్ సోగ్లో నేడు రేడియోలో ప్రసంగిస్తూ సైన్యం రాజ్యాధికారం అధికారాన్ని స్వీకరించిందన్నాడు. జాతీయ అసెంబ్లీని, రాజ్యాంగాన్ని అతడు రద్దు చేశాడు.

....×

సమితికి దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గం

యోగ్యతాపత్రం తిరస్కృతి

న్యూయార్క్, డిసెంబర్ 22

ఐక్యరాజ్యసమితి 20వ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యేందుకు దక్షిణ ఆఫ్రికా ప్రతినిధి బృందం యోగ్యతాపత్రాన్ని తోసివుచ్చాలని తీర్మానించబడింది.

దీని విషయమై 85 ఆఫ్రికా దేశాలు తీర్మానము ప్రతిపాదించగా 58 ఓట్లు అనుకూలముగా 42 ఓట్లు ప్రతికూలముగా వచ్చాయి. 9 మంది గైరుహాజరయ్యారు.

"జై మజ్దూర్"

కట్టు (మధ్యప్రదేశ్) డిసెం 22

కేంద్ర కార్మిక శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రధాని శ్రీ "జై జవాన్ జైకిసాన్" నినాదానికితోడు "జైమజ్దూర్" నినాదాన్ని కూడా కలిపారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితుల్లో దేశరక్షణ కృషిలో జవానులు, రైతుల ప్రాముఖ్యత ఎంతకలదో కార్మికుల ప్రాముఖ్యత అంతకంటే తీసిపోదని ఆయన అన్నారు.

నిమెంటు కార్మికుల ఈ పేటలో ఒక బహిరంగ సభలో శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడి చేశారు.

కాంగ్రెసు మహాసభల తేదీలు మార్చాలని సూచన

న్యూఢిల్లీ, డిసెం 22

కాంగ్రెసు జయపూర్ మహాసభల తేదీని మరి కొంత ముందుకు నెట్టవలసినదనీ లేదా సభల్ని వాయిదా వేయాల్సిందనీ కొందరు కాంగ్రెసు వాదులు తనకు సూచన లిచ్చినట్లు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అన్నారు.

కాంగ్రెసు మహాసభలు జనవరి 18 నుండి 2 వరకూ జరుగనున్నవి నిర్ణయించబడింది.

ఈ తేదీలమార్పుజరగాలంటే కాబోయే కాంగ్రెసు కార్యవర్గాన్ని, రాజస్థాన్ పి.సి.సి. ప్రధాన మంత్రిని సమాలోచించాల్సి ఉంటుందని ఆయన విలేఖరులతో అన్నారు

గ్రహాల పరిశోధనలో పాల్గొనుటకు ఆహ్వానం

పశ్చిమ జర్మనీ ధాన్యలరు గౌరవార్థం జరిగిన విందులో జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబరు 22

సూర్యుడు తదితర గ్రహాల పరిశోధనలో తమతో సహకరించమని అమెరికా అధ్యక్షుడు పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌ను ఆహ్వానించారు ఇతర పశ్చిమ యూరపు రాజ్యాలకు కూడా ఇట్టి ఆహ్వానం త్వరలో పంపుతారు.

జాతీయ వైమానిక, రోదసీ పరిశోధక శాఖాధిపతి శ్రీ మ్యూలెట్‌ను పశ్చిమ రాజ్యాధినేతలతో సంప్రదింపులకు పంపుతున్నట్లు కూడా అమెరికా అధ్యక్షులు నిన్న రాత్రి ప్రకటించారు.

పశ్చిమ జర్మనీ, అమెరికాలు కలిస్తేనే సాధించగల మహా కార్యసాధనలో పాల్గొనమని జర్మనీని ఆహ్వానిస్తున్నానని, పశ్చిమ జర్మనీ ధాన్యలరు గౌరవార్థం జరిగిన విందులో జాన్సన్ ప్రకటించారు.

ఆహార స్వయం సమృద్ధతకు మైసూరుప్రభుత్వం 2 ఏండ్ల పథకం

బెంగుళూరు, డిసెం 22

1967-68 వరకు మైసూరురాష్ట్రాన్ని ఆహార విషయంలో స్వయంసమృద్ధము చేయుటకై అదనముగా సాలీనా ఐదుమిలియన్ టన్నుల ఆహార ధాన్యముల ఉత్పత్తికి మైసూరు ప్రభుత్వం రెండుసంవత్సరాల సాంప్రదాయేతర పథకాన్ని రూపొందించింది. సాధారణముగా పంటల పరిస్థితి బాగుంటే ఈ రాష్ట్రంలో సాలీనా 45 లక్షలటన్నుల ఆహార ధాన్యాలు పండుతాయి. ఈ సమాచారాన్ని ఆర్థికమంత్రి రామకృష్ణ హెగ్డే పత్రికల వారికి తెలిపారు.

పశ్చిమ జర్మనీ నుండి 40.90 కోట్ల ఋణం

ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, డిసెం 22

భారతదేశ కృషీయేతర వ్యవస్థ ప్రణాళిక ఆరవసంవత్సరానికిగాను రు 40 90 కోట్ల పశ్చిమ జర్మనీ వరపతి ఋణము నిమిత్తం నేడుఒప్పందంపై సంతకాలు జరిగాయి.

వాషింగ్టన్‌లో గతవారంలో జరిగిన భారత సహాయకదేశాల సమావేశంలో ఈవరపతి కల్పనకు నిర్ణయం తీసుకోబడింది.

నేడు ఒప్పందంపై పశ్చిమ జర్మనీ రాయబారి బారన్ డి వాన్ మిర్బాల్ భారతప్రభుత్వ ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. భూతలింగం సంతకాలు పెట్టారు.

--

మద్రాసు చెలిపింటర్ల కర్మాగారం రెట్టింపు ఉత్పత్తి లక్ష్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22

మద్రాసు - గిండీలోగల హిందూస్థాన్ చెలిపింటర్ల ఫ్యాక్టరీ ప్రస్తుత ఉత్పత్తి సుమారు 1810 చెలిపింటర్లు కాగా 1970-71 నాటికి 8500 చెలిపింటర్ల ఉత్పత్తి సాధించబడగలదని తెలుస్తున్నది.

పాకిస్తాన్ ఆయుధాల కొనుగోలు

రష్యన్ తయారీ రెండు జలాంతర్గాములు, వాలుగు టారపెడోలను ఇచ్చినటుల లండన్ టైమ్స్ పత్రిక తెలిపింది.

ఈమధ్యకాలంలో రెండు ఫ్రిగేట్ నౌకలలో తీరాలు ప్రయోగించే క్షిపణులు ప్రయోగించే సౌకర్యాలు కలిగి కొత్తవి ఇండోనీషియా నుండి కరాచీ రేవుకు ఇచ్చేశారని కొన్ని వార్తలు అయినవి.

బొంబాయి రేవులో తీసుకు పోకుండా పడిఉన్న సరుకు

తక్షణం వేలం వేయడానికి నిర్ణయం

బొంబాయి, డిసెం 22

ప్రధానమయిన రేవు పట్టణాలలో రేవులలో దిగుమతి అయిన సరుకు సంబంధించిన వారు తొలిపోకుండా పడి ఉన్న సరుకునంతనూ వేలం వేయడానికి కేంద్ర ప్రభుత్వము నిశ్చయించింది. హార్బర్‌లలో తమసరుకు వల్లకొత్త సరుకు దింపుకోడానికి ప్రదేశంలేక ఇబ్బందిగా ఉంటున్నది.

కేంద్ర రవాణా మంత్రి శ్రీ రాజ బహదూర్ బొంబాయి రేవుసందర్శించి బొంబాయి పోర్టుట్రస్టు అధ్యక్షుడు శ్రీ ఎల్. ఎం. పడకర్ణితో చర్చలుజరిపి నేడు ఢిల్లీ వెళ్లారు.

ఒక్క బొంబాయి హార్బరులోనే 80 వేల ప్యాకేజీలు ఎవరూ తీసుకు పోకుండా పడిఉన్నాయట. ఇందులో కొన్ని 7 సంవత్సరాల నుంచి కూడా అలాగేపడి ఉంటున్నాయట.

వెంటనే వీటిని వేలం వేసేందుకు విన్న ఆగిన బొంబాయి పోర్టు ట్రస్టు బోర్డు సమావేశంలో ఏకగ్రీవముగా ఆమోదించబడింది.

ఆర్థిక స్వాతంత్ర్యమే మన లక్ష్యం

శ్రీ వి.వి. గిరి ఉద్ఘాటన

అనంతపూర్, డిసెంబరు 22

ఆర్థిక స్వాతంత్ర్యి సాధన కోసము దేశములో ప్రజలు అశ్రాంతిగా పాటుపడాలని రాజకీయ సమైక్యతను పెంపొందించవలసిన అవసరముందని నేడు మైసూర్ గవర్నర్ శ్రీ వి వి గిరి ఉద్బోధించారు

శ్రీ గిరి శారదాంబదాస వి. గోవిందయ్యశెట్టి కాలేజీ ప్రారంభోత్సవం చేశారు. స్వాతంత్ర్యము వచ్చిన తర్వాత కాలామంది నాయకులు అధికార ప్రాపకంతో స్వార్థానికి అంకితమైపోయారు. దేశంలో ఇంకా స్వార్థరాజకీయ నాయకులు వున్నా వారికి అర్హమైన స్థానాలు లభించలేదని ఆయన విచారము వెలిబుచ్చారు.

పాక్ దురాక్రమణ ఫలితముగా దేశములో సంపూర్ణ ఐక్యత ఏర్పడింది. విదేశాలలో మన గౌరవము పెరిగింది. ఇక మన దేశము వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో త్వరితముగా అభివృద్ధి చెందాలని శ్రీ గిరి అన్నారు.

ఈ నూతన కళాశాల ప్రారంభోత్సవానికి రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి అధ్యక్షత వహించారు.

మహానందిలో పశుగ్రాస కేంద్రం

కర్నూలు, డిసెంబరు 22

కర్నూలు జిల్లాలోని మహానంది పశుసంవర్ధక క్షేత్రంలో రు 6 లక్షలతో ప్రాంతీయ పశుగ్రాస కేంద్రము ఏర్పరచబడింది. ఈ పశుగ్రాస కేంద్రం ఆంధ్ర, మైసూర్, మహారాష్ట్ర అవసరాలను తీర్చగలదు.

తిరుపతి పాలిటెక్నిక్ విద్యార్థుల సమ్మె

తిరుపతి, డిసెంబరు 22

తిరుపతిలోని వేంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు డిప్లొమా హోల్డర్లను మూడు సంవత్సరాల ఇంజినీరింగ్ డిగ్రీకోర్సులో చేర్చుకోమని కోరుతూ తరగతులకు వెళ్ళడం మానివేశారు.

కాంటెన్ పేన్ కొరకు
ప్రభాత్ ఇంక్

Change of Name

I, Narra Sushila Devi wife of Sri Bakshi SRI RAM aged 34years, working as Assistant Teacher Government Practicing High School Khairatabad and residing at Door No. 6-1-127/1 Khairatabad, Hyderabad hereby give public intimation of my intention to change my existing name as BAKSHI SUSHILA DEVI.

జైజవాన్! జైకిసాన్!
రైతులకు శుభవార్త
Phone No: 75204

Reddy Engineering Works
రెడ్డి ఇంజనీరింగ్ వర్క్స్
(ప్రో:- S గోపాల్ రెడ్డి)
మాన్యుఫాక్చరర్స్:
సునంద అయిల్ ఇంజన్ 6 HP
మరియు సునంద రెక్టు కవర్లు
88666-A సుబ్రహ్మణ్యరెడ్డి.
సికిం. బాద్-ఆం.ప్ర.
—PIONEER

అమ్మకమునకు

వివిధ మోడల్స్ మోటార్ కార్లు మోటార్ సైకిళ్లు అమ్మకమునకు సిద్ధంగావున్నవి. లేక మోటార్ కార్లు, మోటార్ సైకిళ్ళతో మార్పు చేసుకోవచ్చును. దీనితోపాటు వివిధ ప్రదేశములలోగల ఖాళీ స్థలములుకూడా అమ్మకమునకుగలవు. స్వయంగావచ్చి సా॥ 2-00 నుండి 8-00 గం. మధ్యన లేక ఫోన్: 43588 ద్వారా సంప్రదింపవచ్చును.

ఇబాదత్ ఖానా ఇ-హుసేనీవద్ద
దారుషఫా హైదరాబాద్-24

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైనా మీ కెట్టి కారణము వల్ల నైన స్త్రీ పురుష సంబంధము లైన గుప్త రోగములు వచ్చిన యెడల 45 సం॥లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ షాహన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యౌవనము ను, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును.

సంప్రదించు వేళలు: ఉ॥ 8-00 నుండి 1-00 గం. సా॥ 4-00 నుండి 9-00 గం.

కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము)
అతిథియాహోటల్, వెనుక సుందులో
బాంపల్లిచమన్, హైదరాబాద్.

చాంద్ర విశ్వావసు సం॥
పుష్య శుద్ధ పాడ్యమి తె 4-14
మూల ప 2-3
వ వ 12-19 మొ 2-3 వరకు
పునః రాత్రి 12-34 మొ2-19వరకు
(శాలివాహనశకము: 2-10-1887)
23-12-1965 గురువారము

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
23 డిసెంబరు 1965 గురువారం

హైదరాబాద్ నగర పరిశుభ్రత

—(o)—

హైదరాబాదు నగరములో నానాటికి దిగజారిపోవుచున్న ఆరోగ్య పరిస్థితులు, రోజురోజుకు అధికమగుచున్న అపరిశుభ్రత యిప్పుడిప్పుడయినా హయిదరాబాదు పురపాలక సంఘము దృష్టికి రావడము సంతోషకరము. హైదరాబాదు నగరములో తీవ్రరూపము దాల్చుచున్న అపరిశుభ్ర, అనారోగ్య పరిస్థితిని అరికట్టడానికోరకని హైదరాబాదు పురపాలక సంఘములోని ఆరోగ్యశాఖలో పెద్దమార్పులు తీసుకొనిరాబడుచున్నవని, యీ విషయములో పరితులనుచక్కదిద్దడానికి హైదరాబాదు పురపాలక సంఘము మేయరు స్వయంగా పూనుకొన్నారని పత్రికా వార్తలవలన తెలియుచున్నది. పురపాలక సంఘములో హైదరాబాదునగర ప్రజల ఆరోగ్య నిరంహణశాఖకు సంబంధించిన సిబ్బందిని పిలిపించి, ఆరోగ్యశాఖ పని మీద యిక ముందు యెటువంటి విమర్శలు రాకుండా ఉండవలెనని మేయరు హెచ్చరించినటు తెలియుచున్నది. ఆరోగ్యశాఖ పనిమీద ప్రజలనుండి విమర్శలు రాకుండునంతగా ఆదర్శముగా ఆరోగ్యశాఖ పనిచేయవలెనని మేయరు హెచ్చరించినటు తెలియుచున్నది. ఆరోగ్యశాఖ పనిమీద ప్రజలనుండి విమర్శలు రాకుండునంతగా ఆదర్శముగా ఆరోగ్యశాఖ పనిచేయవలెనని మేయరు హెచ్చరించినటు తెలియుచున్నది. పురపాలక సంఘము దృష్టికి రావడము సంతోషకరము. హైదరాబాదు నగరములో తీవ్రరూపము దాల్చుచున్న అపరిశుభ్ర, అనారోగ్య పరిస్థితిని అరికట్టడానికోరకని హైదరాబాదు పురపాలక సంఘములోని ఆరోగ్యశాఖలో పెద్దమార్పులు తీసుకొనిరాబడుచున్నవని, యీ విషయములో పరితులనుచక్కదిద్దడానికి హైదరాబాదు పురపాలక సంఘము మేయరు స్వయంగా పూనుకొన్నారని పత్రికా వార్తలవలన తెలియుచున్నది. పురపాలక సంఘములో హైదరాబాదునగర ప్రజల ఆరోగ్య నిరంహణశాఖకు సంబంధించిన సిబ్బందిని పిలిపించి, ఆరోగ్యశాఖ పని మీద యిక ముందు యెటువంటి విమర్శలు రాకుండా ఉండ

నీలిమ కాంతులు నిండిన

హుస్సేన్‌సాగర్

జలాలలో

జలసుందరి

జలరమణి

పడవలలో

విహారయాత్ర చేయండి

మత్స్యశాఖ కార్యాలయంలో

టిక్కెట్లు దొరుకుతాయి

ఒక్కరికి 25 పైసలు.

టి. రామచంద్రరావు,
డైరెక్టరు
సమాచార పౌర సంబంధశాఖ

ఈ పత్రిక 21-12-65 తేదీలో ప్రచురించిన

తిన్నింగ్ కోప్స్ వేలం ప్రకటనకు సవరణ

పైన పేర్కొన్న వేలం షెడ్యూల్ తేది 30-12-65 నుండి ఒక రోజుకు వాయిదా వేయబడింది. (వేలం 31-12-65 ఉ॥ 11-0 గంటలకు నిర్వహించబడును)

(సం) డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
ఆదిలాబాద్ జిల్లా.

ప్రకటన

హైదరాబాద్ ఆసిఫ్‌నగర్‌లోని "హసన్‌బాగ్" అని పిలువబడు ఆస్తి నుండి సుమారు 27 ఎకరముల భూమిని సదరు భూభాగ దురాలగు శ్రీ కె. జకీర్ హుస్సేన్ గారి భార్య శ్రీమతి అబ్దుల్లాసాగారి వద్దనుండి గుంటూరు జిల్లా ఫిరంగిపురం శాసనసభ్యులు శ్రీ కాళ్ళ కృష్ణారెడ్డిగారు కొనుగోలు చేయుటకు అంగీకరించి యున్నారు. దరమిలా సదరు కాళ్ళ కృష్ణారెడ్డిగారి వద్దనుండి సదరు భూమిని మా క్లయింట్లు దిదత్తాత్రేయ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, హైదరాబాద్ వారు కొనుగోలు చేయుటకు యేర్పాటు చేసుకున్నారు.

సదరు భూమియందు హక్కుగలట్టిన్నీ, యీ క్రియమునకు అభ్యంతరములు గలట్టన్నీ యెవ్వరైననూ, తమ అభ్యంతరములను కాత మూలముగా యీ తేదీనుండి 15 దినములలోపున కాకు తెలియజేయవలసినదని యీ దరిమిలా వచ్చే అభ్యంతరములు లెక్కచేయబడవయా సదరు భూమికి సంబంధించిన క్రియదస్తావేజు వగైరాలు పూర్తి చేసుకోబడుననియు యిందు మూలముగా తెలియజేయడమైనది.

5-8-351 చిరాగ్ అలీలేన్,
హైదరాబాద్-1.
తి. 21-12-65

కొనరాజు సూర్యనారాయణ
అడ్వొకేటు.

జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్

రామంతపూర్, హైదరాబాద్-13. (ఆం. ప్ర.)

దిగువ సుదాహరించిన పదవులలో నియామకమునకు దరఖాస్తులు దిగువ సంతకం చేసినవారికి 30-12-65 వరకు అందజేయవలెను.

1. మెకానికల్ ఇంజనీరింగ్ శాఖలో అసిస్టెంట్ లెక్చరర్ (ఒక పదవి)
స్కేల్: 260-10-300-15-450-25/2-500 మరియు డి. ఎ.
విద్యాయోగ్యతలు:- పేరుపొందిన గుర్తించిన యూనివర్సిటీ నుండి మెకానికల్ ఇంజనీరింగ్‌లో కనీసం 3 వ తరగతి డిగ్రీ.

2. మెకానికల్ ఇంజనీరింగ్ శాఖలో డిమాన్‌స్ట్రేటర్ (ఒక పదవి)
స్కేల్: 160- 10- 300 మరియు డి. ఎ.
విద్యాయోగ్యతలు:- మెకానికల్ ఇంజనీరింగ్‌లో మొదటి తరగతి డిప్లమా.

3. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ శాఖలో డిమాన్‌స్ట్రేటర్ (ఒకపదవి)
స్కేల్: 160- 10- 300 మరియు డి. ఎ.
విద్యాయోగ్యతలు:- ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో మొదటి తరగతి డిప్లమా.

నియామకము లన్నీ ఒక సంవత్సరం ప్రొబేషన్ పైవుండును,

ప్రిన్సిపాల్

పాక్ ప్రతిపాదనకు ఘోర పరాజయం

జడ్చర్ల కళాశాలలో "సమూనా భద్రతా సంఘ" సమావేశం వివరాలు



హైదరాబాద్ ఎ

శుక్రవారం డిసెంబర్ 24

405.4 మీ 740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం॥వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె॥వా, 7-15 బృందగీతి, 7-30 గాంధీమార్గము, 7.45 హిందీ మహమూద్: కాష్టతరంగ్, 8-00 అం॥వా, 8-15 సంకీర్తనం, 8-30 షేక్ మహబూబ్: క్లారినెట్.

11-45 మాధ్యమిక పాఠశాలలకు: మ॥12-30 కార్మికులకార్యక్రమం 1-00 వనితావాణి, 1-30 అం॥వా, 1-40 హిం॥వా, 1-50 తె॥వా, 2-00 చిత్రసీమ 2-10 ఉ॥వా, 2-20 హిందీ మహమూద్: కాష్టతరంగ్,

సా॥5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం 5-50 పద్యపఠనము 6-00 అం॥వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 గ్రామస్తుల రేడియో గోష్ఠి, 7-00 తె॥వా, 7-15 దీక్ష, ధరలు, 7-30 హైదరాబాద్ బి వలె, 8-55 టూపిక్ ఫర్ టుడే, 9-00 అం॥వా, 9-15 ఉ॥వా, 9-30 హైదరాబాద్ బి వలె, 10-30 అం॥వా, 10-35 హైదరాబాద్ బి వలె 11-00 ప్రసార సమాప్తి.

హైదరాబాదు బి

12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 గానమధ.

60.12 మీ (4990 కిలోసై)

సా॥5-30 హైదరాబాద్ ఎ వలె, 7-00 తె॥వా, 7-15 హైదరాబాదు బి వలె, 8-30 సంగీతోత్సవం, 8-55 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఫోకస్, 9-30 సంగీతోత్సవము, 11-00 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-సి

245 9 మీ (1220 కిలోసై)

వివిధ భారతి

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం॥వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె॥వా, 7-15 వాద్య సంగీతం, 7-30 గాంధీమార్గము, 7-45 వీణనిలయం: విద్వాంసుడు, 8-00 అం॥వా, 8-15 హిం॥వా, 8-30 హైదరాబాదు వలె.

మ॥11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-05 రాష్ట్రగానం, 12-15 వార్తలు వ్యాఖ్యలు, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి: కెప్టీరియల్ నాటిక రేడియో అనుసరణ: కొండముది శ్రీరామచంద్రమూర్తి. 1-30 అం॥వా, 1-40 హిం॥వా, 1-50 తె॥వా.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 హైదరాబాదు వలె, 6-00 అం॥వా, 6-05 వాద్య బృందం, 6-15 ప్రాంతీయవార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 గ్రామస్తుల రేడియో గోష్ఠి. 7-00 తె॥వా, 7-15 దీక్ష, ప్రకటనలు, ధరలు. 7-30 సంగీతోత్సవం, 8-55 టూపిక్ ఫర్ టుడే, 9-00 అం॥వా, 9-15 ఫోకస్, 9-25 విరామ సంగీతం, 9-30 సంగీతోత్సవము, 11-55 అం॥వా, 12-00 ప్రసార సమాప్తి. ఇనగణమన.

రేడియో నాటకాల్లో ప్రేమకు ప్రాధాన్యం తగ్గింపు

హైదరాబాదు కేంద్ర కార్యక్రమ సలహాసంఘం సమావేశం వివరాలు

హైదరాబాద్, డిసెం 23

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం కాలూకు కార్యక్రమాల సలహా సంఘం సమావేశం హైదరాబాదు కేంద్రం డైరెక్టర్ డాక్టర్ ఎ. వీరభద్రరావు అధ్యక్షతన మొన్న యిక్కడ జరిగింది.

భక్తి సంగీత కార్యక్రమం గడువును పొడిగించేందుకు, లేదా ప్రసారాన్ని అరగంట ముందు ప్రారంభించాలన్న ప్రతిపాదన తీవ్రపరిశీలనలోవున్నదని, త్వరలోనే ఆచరణలోకి రాగలదని శ్రీ వీరభద్రరావు తెలియజేశారు. ఉర్దూలో ప్రాంతీయ వార్తలు ప్రసారము చేయడము నవంబరు ఒకటవ తేదీనుంచే ప్రారంభమైనది.

కర్ణాటక, హిందూస్థానీ సంగీత పాఠాలు, పద్య పఠనం, 'దీక్ష' అత్యవసర పరిస్థితికి సంబంధించి ప్రసారమవుతున్న యితర కార్యక్రమాల నాణ్యతలు పరిశీలించారు- అత్యవసర పరిస్థితికి సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలన్నీ, దేశములో అత్యవసర పరిస్థితి వున్నంతవరకూ యథాతథంగా ప్రసారమవుతాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో యువ సంగీత కళాకారులను ప్రోత్సహించే నిమిత్తం హైదరాబాదు కేంద్రం, విజయవాడ కేంద్రం సమన్వయ సహకారాలతో ప్రతి గురువారం "రాగం, తానం, పల్లవి" కార్యక్రమాన్ని, ప్రతి శుక్రవారం, ప్రతి ఆదివారం సంగీత భజనలూ, ఈ సంవత్సరం అక్టోబరు నుంచీ ప్రసారం చేస్తున్నది. రేడియో సంగీత సమ్మేళనం సంస్థలో మద్రాసు కేంద్రము నుంచి ప్రసారమవుతున్న దక్షిణభారత సంగీత కచ్చేరీలన్నింటినీ ఈ కేంద్రం ఈనెల 19 నుంచీ రిలే చేస్తున్నది- 1966 జనవరి 7 తేదీ వరకూ ఈ రిలే కొనసాగుతుంది.

త్యాగరాజ ఉత్సవాల సందర్భములో తిరువాదిలో జరిగే ప్రత్యేక కార్యక్రమాలను హైదరాబాదు కేంద్రము వచ్చే జనవరి 10, 11, 12 తేదీలలో రిలే చేస్తుంది. సంగీత సంచికా కార్యక్రమం వచ్చే మూడునెలల కాలంలో పరిశీలనమవుతుంది.

రేడియో నాటకాలు, నాటికల విషయములో ప్రేమకు ప్రాధాన్యము చాలావరకూ తగ్గించడం జరిగింది. కొత్త ఇతివృత్తాలకోసం ప్రయత్నం జరుగుతుంది. ప్రేమకు పూర్తిగా స్థానం లేకుండా చేయడం సాధ్యము కాదనీ, అయితే ఆనాటకాలు కళాత్మకముగా, వినసొంపుగా వుండాలని సభ్యులు అంగీకరించారు. వచ్చేమూడు నెలల కాలానికి రూపొందించిన కార్యక్రమాలను సభ్యులు ఆమోదించారు.

టాగూర్ గీతాలపై పాక్ రేడియో నిషేధం

న్యూఢిల్లీ, డిసెంబరు 22

"సాంస్కృతిక రంగములోని సామాన్య తత్వాన్ని అరికట్టాలన్న" పేరుతో పాకిస్థాన్, రవీంద్రనాథ్ టాగూర్ గేయాలను ప్రసారం చేయరాదని పాక్ ప్రభుత్వం నిషేధించింది.

ఢాకాలోని బెంగాలీ సాహిత్య పరిషత్తు స్వర్ణోత్సవ ప్రసంగము చేస్తూ, తూర్పు బెంగాల్ గవర్నరు అబ్దుల్ మొనిమ్‌ఖాన్ "పాశ్చాత్య గ్రంథాలలోని, సాహిత్య గ్రంథాలలోని విదేశ సంస్కృతి ప్రభావాన్ని యిక సహించము, ఇందుకు అవసరమైతే, మన విశ్వవిద్యాలయాల పాఠ్య విషయాలనే మార్చివేస్తాం" అని అన్నారు.

ఢాకాలోని రేడియో పాకిస్థాన్ ప్రసారంచేసే రవీంద్రసంగీతం, తూర్పు పాకిస్థాన్‌లోని బెంగాలీలకు ఎంతో ఆహ్లాదకరమైనది. ఢాకాలోని ప్రముఖ ఆంగ్ల వారపత్రిక 'ఢాకా టైమ్సు' ప్రభుత్వచర్యనువిమర్శిస్తూ, "టాగూరు గేయాలను, శాస్త్రీయ సంగీతాన్ని రేడియో పాకిస్థాన్ ఎందుకు నిషేధించిందో! టాగూరు ఒక ప్రాంతానికి మాత్రం చెందినవాడనడం, బెంగాలీలు ఫాన్సుకూ షేక్స్‌పియర్ బిటిషుకు మాత్రం చెందినవాడనటమూ హాస్యాస్పదం" అని ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

ఇండియా-పాకిస్థాన్‌లు రెండింటికీ సంబంధించిన దైనందిన టెలివిజన్ కార్యక్రమాలు ఇండియా వాడాన్ని జరపరాదు.

పాకిస్థాన్ ప్రతిపాదనపై ఓటింగ్ జరుగగా అనుకూలముగా 4 ప్రతికూలముగా 8 ఓట్లువచ్చి ప్రతిపాదన వీగిపోయింది.

ఉన్నత కార్యదర్శి శ్రీ మల్లికార్జున రెడ్డి సత్వరమే భారత-పాకిస్థాన్ సైన్యాలు ఆగస్టు 5వ తేదీకి పూర్వమున్న స్థావరాలకు విరమించుకోవాలన్న సమితి తీర్మాన పాఠాన్ని చదివారు.

మండన సమర్పణానంతరం తేనీటి విందు జరిగింది.

ఒకే రాకెట్‌తో నాలుగు ఉపగ్రహాల ప్రయోగం

అమెరికా చేసిన ప్రయత్నం వైఫల్యం

కేప్ కెనడీ, డిసెం 22

ఒకే రాకెట్‌తో నాలుగు ఉపగ్రహాలను ప్రయోగించాలని అమెరికా నిన్న చేసిన ప్రయత్నం విఫలమైనది. వీటిని ప్రయోగించిన టైటాన్-3 రాకెట్ అనుకున్నట్లు రెండుసార్లు పేలి మూడవసారి పేలలేదు అందుచేత నాలుగు ఉపగ్రహాలకుగాను మూడుమాత్రమే ప్రయోగించబడ్డాయి.

భూమధ్యరేఖకు సరిగా పైన 20,000 మైళ్ళ దూరంలో, ఒకే స్థానములో వీటిని ఉంచాలని ప్రయోగశాస్త్రజ్ఞుల లక్ష్యం కాని, ఇవి ఇప్పుడు భూమిచుట్టూ తిరుగుతున్నాయి. భూమికి అతి సమీపానికి వచ్చినపుడు, భూమికీ-ఉపగ్రహాలకు మధ్య ఉన్న దూరం 121 మైళ్ళు; అతిదూరంగా వెళ్ళినపుడు ఈదూరం 20 900 మైళ్ళ వరకూ ఉన్నది.

ఈ ఉపగ్రహాలనుండి సంకేతాలు వస్తాయని కంట్రోలు కేంద్రములోని శాస్త్రజ్ఞులు ఎదురుచూస్తున్నారు. ఇంతవరకూ అట్టి సూచనలు కనుపించలేదు. సూర్యకిరణ ప్రసార సంబంధమైన సమాచార సేకరణ నిమిత్తము వీటిని ప్రయోగించారు.

బెంగుళూరులో పండ్ల రసాల తర్కాగారం

కోటిరూపాయలతో ఏర్పాటునకు పరిశీలన

బెంగుళూరు, డిసెం 22

మైసూరు ప్రభుత్వము ఫాన్సు అర్జునిదేశాలలోని పారిశ్రామికసంస్థల సహకారంతో కోటిరూపాయలు వెచ్చించి దాక పాకాయము ఇతర పండ్లరసాలు తయారుచేసే పథకాన్ని పరిశీలిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యస్. నిజలింగప్ప నిన్న ప్రతిపాదించిన వివరాలకు తెలియజేశారు.

బెంగుళూరు నగరంచుట్టూ 12వేల ఎకరాలలో ఉత్పత్తి చేయబడుతున్న బెంగుళూరు నీలిరంగు దాకపండ్లు తదితర పండ్లు కూరగాయలనుండి దాక సాకాయము పండ్లరసాలు తయారు చేయవచ్చునని ఆయన అన్నారు. బిటిష్ సంస్థలు కొన్ని ఇప్పటికే పండ్లరసాలు ఎగుమతి చేయగలరా అని మైసూరు ప్రభుత్వాన్ని అడుగుతున్నాయట.

ఒక ప్రయివేటు పారిశ్రామికవేత్త దాకసాకాయము పండ్లరసాలు తయారు చేస్తామని ప్రభుత్వానికి తెలియజేశారనీ ఆయన భూమి సదుపాయములు చేసికోగలిగిన యెడల ప్రభుత్వం పరిశ్రమను నెలకొల్పుటకు తగు ఇతర సహాయము చేయగలదని శ్రీ నిజలింగప్ప అన్నారు.

ఉత్తరప్రదేశ్ యం. యల్. సి. కాప్టన్ వి. ఆర్. మోహన్ మరియొక ప్రముఖ పారిశ్రామికవేత్త నిన్న ఈవిషయమై రాష్ట్ర ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపారట.

4వ సంయుక్త వారం

ఇంతకుముందు కాని, ఇకముందుకాని ప్రదర్శించనట్టి ప్రముఖ సన్నివేశాలు గల చిత్రం.

ఎన్. ఎన్. సిప్పీ వారి:

గుమ్నామ్

(కలర్)

(వయోజనులకు మాత్రమే)



కా॥ సంజా, మనోజ్, మెహమూద్, ప్రాణ్, ధుమల్, తరుణ్ బోస్, మదన్ పురి, హెలెన్.

దర్శకత్వం: రాజానవాతే
సంగీతం: శంకర్ జైకిషన్

నౌరంగ్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

రీగల్ బారంగాబాద్ — రమేష్ విజయవాడ

—విజయ రిలీజ్

28 వ సంయుక్త వారం

నేడు చూడండి

జి. ఆర్. సుబ్బులు

నక్షత్రం

తారాగణం

దర్శకత్వం

ఆటలు: 2-00, 6-00, 9-45.

సాదియా లిబర్టీ విజయ

వరంగాబాద్ వాండెడ్ హన్మకొండ

-మువీస్ (ప్రైవేట్ లిమిటెడ్) రిలీజ్

నేడే చూడండి:

దీపక్ హైదరాబాద్ — సెలెక్టు బొల్లారం

జెమినీ వారి మహాత్తర తెలుగుచిత్రం

అడబ్రతుకు

ఎస్. టి. రామారావు, దేవిక, రంగారావు.

ఆటలు: 2-45, 6-00, 9-30

నేడు ఆఖరి రోజు

కమల్ టాకీస్- హైదరాబాద్

"కత్తిపట్టినరైతు" (తెలుగు)

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

తదుపరి మార్పు

"దేవదాస్" (తెలుగు)

మామూలు ఆటలలో తప్పక చూడండి:
త్వరలో వస్తున్నది. రత్నమాల, చండీరాణి.
-ఉదయశ్రీ విడుదల

11వ సంయుక్త వారం

అంజలీదేవి సమర్పించు చిన్నీ బ్రదర్స్ వారి:

* సతీ సక్కుబాయి *

కా॥ అంజలీదేవి, రంగారావు, శాంతారావు, సూర్యకాంతం, గుమ్మడి, రేలంగి, గిరిజ.

సాగర్-హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 —వాణి రిలీజ్

లీవ మహత్తర వారం

శ్రీ వెంకటేశ్వర ఫిలిమ్స్:

శ్రీసింహాచల క్షేత్ర మహిమ (తెలుగు)

(వరాహనరసింహస్వామి మాహాత్మ్యం)

రాజేశ్వర్-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 —ఎస్. ఎస్. ఎ. వి. రిలీజ్

నేటి రాత్రి — నేటి రాత్రి

ఆవాన్లకు మద్దతు ఇవ్వండి; మీ నిజాయితీని నిలబెట్టండి; లడక్‌లోని చిత్రీకరించబడిన యీ సంగ్రామ చిత్రాన్ని చూచి ఆనందించండి

చేతన్ ఆనంద్స్:

* హకీకత్ *

రాష్ట్రపతి పతకాన్ని పొందిన ప్రముఖ హిందీ చిత్రం

కా॥ ధర్మేంద్ర, బాలరాజ్‌సహాని, జయంత్, చాంద్ ఉస్మాని, సూతనసట ప్రియ.

దర్శకత్వం: చేతన్ ఆనంద్
సంగీతం: మదన్ మోహన్
లిరిక్స్: కైఫీ ఆజ్మీ

రాయల్-హైదరాబాద్ — నటరాజ్-సికింద్రాబాద్

రోజు 4 ఆటలు: 11.30, 2.45, 6.00, 9.30

నేటినుండి: చంద్రకాంత్-కాయ్‌చూర్

రేపటి నుండి: హబీబ్-వాండెడ్ — పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్



సకలార్థ సహకార సంఘాల మాజీ కార్యదర్శులకు జరిమానాలు

ధన దుర్వినియోగ నేరం క్రింద కోర్టు లేచువరకు నిర్బంధ శిక్ష

(మా విలేఖరి)

కుషనగిరి, డిసెం 22

కుషనగిరి కాలూకాలోని కొలనుపాక, కొమ్మాయపల్లి గ్రామాల సకలార్థ సహకార సంఘం మాజీ కార్యదర్శులు శ్రీ చిల్కూరి వార్సింహారెడ్డి శ్రీ మునిలి వెంకట్రాము వార్సింహారెడ్డి కుషనగిరి మొదటి తరగతి మేజిస్ట్రేటు శ్రీ వి. వార్సింహారావు నేడు విధించిన రెండు 4 నెలల రూపాయల జరిమానా విధింపునకు గురిఅయ్యారు. కోర్టులేచే వరకు వారికి శిక్ష విధించబడి నది కూడా. జరిమానాలు చెల్లించక పోతే 6 మాసాల శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పునిచ్చారు

సహకార సంఘ ధనము దుర్వినియోగం చేసినట్లు వారిపై నేరారోపణ జరిగింది. ఆ నేరు వివరాలిలా: శ్రీ చిల్కూరి వార్సింహారెడ్డి కొలనుపాక గ్రామ సకలార్థ సహకార సంఘములో 1962 సంవత్సరమునందు కార్యదర్శిగా

అంబర్ పేట పోలీసుటయినింగ్ స్కూల్ వద్ద

ప్లాట్‌లోగల ఇటి నెం. 2-8-474/48ని స్వాధీనముతో 26-12-1965 ఆదివారం ఉ॥ 10-00 గంటలకు

తుది వేలంలో అమ్మబడును.

ఆంధ్రజనత ఆక్షనీర్స్

జడీచావిడిరోడ్, సుల్తాన్ బజార్, ఫోన్: 45872

కావలెను

డ్రైవింగ్‌లో 5 సంవత్సరముల అనుభవం కలిగియున్న డ్రైవర్ కావలెను. వ్యక్తిగతముగా సంప్రదించండి. డిసౌజ, సాగర్ టాకీస్ వద్ద ట్రూప్ బజార్ హైదరాబాద్.

హైదరాబాద్ పోలీసుకు మీనన్ ట్రాఫీ

తిరువేంద్రం, డిసెం 22

ఇక్కడ జరిగిన కె. జి. మీనన్ స్మారక గోల్డు ట్రాఫీ వాలీబాల్ టోర్నమెంటు ఫయినల్స్‌లో హైదరాబాదు పోలీసుజట్టు మద్రాసు జట్టును 15-11, 16-14, 15-11 స్కోరుతో ఓడించి ట్రాఫీని కైవసం చేసుకున్నది.

శాంతి షీల్డుకు జూనియర్ కబడ్డీ ఛాంపియన్ షిప్పు

ధూల్ పేటలోని శాంతి క్లబ్ జట్టు రాష్ట్ర జూనియర్ కబడ్డీ ఛాంపియన్ షిప్‌ను సాధించింది. గతసాయంత్రము ఇక్కడ శేష మెమోరియల్ ఉన్నత పాఠశాలలో జరిగిన టోర్నమెంటు ఫయినల్స్ మ్యాచులో శాంతి క్లబ్ శేష మెమోరియల్ పాఠశాల జట్టును ఒకేక పాయింటు తేడాతో ఓడించింది. స్కోరు: 24-23 అట సగంలో స్కోరు: 11-10 వు ది.

నలేకరుకు బ్యాడ్మింటన్ సింగిల్స్ విరుదం

బొంబాయి, డిసెం 22

ఇక్కడజరిగిన జాతీయబ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్ పురుషుల సింగిల్స్ మ్యాచులో మహారాష్ట్రకు చెందిన నందూ నలేకర్ కైలేస్‌కు చెందిన దీపూ ఘోష్‌పై 15-7, 15-7 స్కోరుతో విజయం పొందాడు. నలేకర్ మూడు సంవత్సరాల అనంతరం తిరిగి ఈ ఛాంపియన్ షిప్‌ను ఇప్పుడు గెలుచుకున్నాడు.

జాతీయ బాక్సింగ్ ఛాంపియన్ షిప్: సర్వీసెస్, రైల్వేసకు లభ్యం

చక్రధరపూర్, డిసెం 22

ఇక్కడ జరిగిన 12వ జాతీయ బాక్సింగ్ ఛాంపియన్ షిప్స్‌లో సర్వీసెస్, రైల్వేస్ జట్లు రెండు 41 పాయింట్లు సాధించి ఛాంపియన్ షిప్‌ను పంచుకున్నాయి. మహారాష్ట్ర ఎనిమిది పాయింట్లు మాత్రమే తెచ్చుకొని ద్వితీయ స్థానం ఆక్రమించింది.

మరుసటి జట్టు 18 వ జాతీయ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు 1966 డిసెంబరు 15 నుంచి 18వ తేదీ వరకు హైదరాబాదులో జరుగుతాయి.

టేబిల్ టెన్నిస్: జకోస్లవేకియన్లకు విజయం

మద్రాసు, డిసెం 22

ఇక్కడ జరిగిన మూడవ టేబిల్ టెన్నిస్ టెస్టు మ్యాచులో జకోస్లవేకియా జట్టు భారత జట్టుపై విజయం పొందింది. బొంబాయిలో జరిగిన మొదటి టెస్టులో, హైదరాబాదులో జరిగిన రెండవ టెస్టులో కూడా ఆతిథులే గెలుపొందడం జరిగింది. కాగా అయిదు టెస్టుల ఈ పరంపరలో వారికి ఆధిక్యం లభించింది.

దక్షిణ మండలం రంజీ ట్రాఫీ: ఆంధ్రపై మైసూరు విజయం

అనంతపురం, డిసెం 22

ఇక్కడ సంజీవరెడ్డి స్టేడియములో జరిగిన రంజీట్రాఫీ దక్షిణ మండలము మ్యాచులో మైసూరు జట్టు ఆంధ్ర జట్టును ఇన్నింగ్స్ 140 పరుగుల అధిక్యంతో ఓడించింది. తుది స్కోరు వివరాలు: మైసూరు: మొదటి ఇన్నింగ్స్: 278 (ఎడు వికెట్లకు డిక్లేర్ చేయగా) ఆంధ్ర: మొదటి ఇన్నింగ్స్: 69, రెండవ ఇన్నింగ్స్: 64

విద్యార్థుల క్రికెటు మ్యాచ్ డా

న్యూఢిల్లీ, డిసెం 22

ఇక్కడ కోట్లా మైదానములో లండన్ పాఠశాల విద్యార్థులు, అఖిల భారత పాఠశాల విద్యార్థుల క్రికెట్ జట్లకు మధ్య జరిగిన మ్యాచ్ అయావ అయాలు తేలకుండా సమాప్తమైంది. స్కోరు వివరాలు: అఖిల భారత పాఠశాలలు: 280 (ఏడు వికెట్లకు డిక్లేర్ చేయగా), 190 (ఆరు వికెట్లకు డిక్లేర్ చేయగా). లండన్ పాఠశాలలు: 228, 176 (ఏడువికెట్ల నష్టానికి).

నెహ్రూ ముద్దాలా క్రికెటు: ఎస్. బి. ఐ. ఫైనల్స్ ప్రవేశం

హైదరాబాదు, డిసెం 22

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్లకు మధ్య ఇక్కడజరిగిన నెహ్రూముద్దపులా క్రికెట్ టోర్నమెంటు సెమీఫయినల్స్ మ్యాచులో మొదట పేర్కొన్న జట్టు విజయంపొంది ఫయినల్స్‌కు చేరుకున్నది. తుది స్కోరు వివరాలు: ఎస్ బి.ఐ. 481, ఉస్మానియా 187.

ఫస్ట్ ప్రసాద్ క్రికెట్టు

ఈనెల 26వ తేదీన ఇక్కడ ప్రారంభమయ్యే మహారాజా పరి కిషన్ ప్రసాద్ స్మారక క్రికెట్ టోర్నమెంటులో గత సంవత్సరపు ఫయినలిస్టులైన ఎస్. బి. హెచ్. వికింగ్ హైదరాబాద్ యూనియన్ క్రికెట్ క్లబ్‌లతోసహా 18 జట్లు పాల్గొంటాయి. ఆయా మ్యాచులు ఒకరోజు మాత్రమే జరుగుతాయి.

డ్యురాండ్ ట్రాఫీ: ఆంధ్రప్రదేశ్ పోలీసుకు విజయం

న్యూఢిల్లీ, డిసెం 22

ఇక్కడ జాతీయ స్టేడియములో డ్యురాండ్ ట్రాఫీ ఫుట్‌బాల్ మ్యాచులో డి. సి. ఎం. ట్రాఫీ విజేతలైన ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు ఇండియన్ నేవీ జట్టును 2-0 స్కోరుతో ఓడించింది.

మరో మ్యాచులో కలకత్తాకు చెందిన తూర్పు రైల్వే జట్టు న్యూఢిల్లీ హీరోస్ జట్టుపై గెలుపొందింది. స్కోరు: 3-0.

పెద్దాపురంలో హైడ్రో ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్

6న్నరలక్షల వ్యయంతో నిర్మాణం

శ్రీ కె.వి. ప్రారంభోత్సవం

రాజమండ్రి, డిసెంబరు 22

రాజమండ్రికి 80 మైళ్ళదూరానగల పెద్దాపురంలో నిన్న 132 కిలోవాట్ల హైడ్రో ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్‌ను రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ కె. వి. నరసింగరావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సబ్‌స్టేషన్‌కుగాను 6.5 లక్షలు వ్యయమైంది.

రాష్ట్రంలో విద్యుదుత్పత్తి పరిస్థితి కొంత క్లిష్టంగాఉన్నందున 2 శాతం కోత అమలుజరుపబడుతున్నదని ఈ పద్ధతి విజయవంతమయ్యేట్లు పారిశ్రామిక వేత్తలు, గృహస్తులు పొదుపుగా విద్యుచ్ఛక్తి ఇచ్చుకోవలసిందని శ్రీ కె.వి. నరసింగరావు కోరారు.

రాష్ట్రములో ఆహార క్లిష్ట పరిస్థితి: దక్షిణ్యా విద్యుత్సరఫరాకు విద్యుచ్ఛక్తి కోత అమలుజరుపకుండా చూడాలన్న సూచనను బోర్డు పరిశీలిస్తుందని శ్రీ కె.వి. తెలిపారు. ఈ కోత చక్కెర ఫ్యాక్టరీలకు వర్తించకుండా ఆదుపడం కష్టమన్నారు.

16 సంవత్సరాలు కనుమరగై జీవించిన కుటుంబ హంతకుడు

బొంబాయిలో డా. కె. ఎస్ బేడీ నిర్బంధోదంతం

బొంబాయి, డిసెం 22

అమృతసర్‌లో 16 సంవత్సరాల క్రితం తన భార్యను, ముగ్గురు పిల్లల్ని హత్యచేసిన వ్యక్తి నిన్న బొంబాయి పోలీసులచే నిర్బంధింపబడ్డాడు. బొంబాయిలో సిఖ్ పంజాబీ ప్రాంతాల నుండి వచ్చిన శాంతిరక్షకులు అధికంగా నివసించే సియాన్-కోలివాడా ప్రాంతంలో అతనిని పట్టుకున్నారు. అతడు నిన్న అరెస్టు అయ్యాడు.

అరెస్టయిన వ్యక్తి పేరు డా॥ కె. ఎస్. బేడీ. అతనిని ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు శ్రీ ఎం.ఎం.ధుర్ ముందు పోలీసులు హాజరుపరిచారు. తాను "పూర్వాశ్రమంలో" హర్నామ్‌సింగ్ సంపూరన్‌సింగు మరణానంతరం తాను హత్యలుచేయలేదని అతడు వాదించాడు.

బొంబాయి సిఐడి అధికారి కథనం ఇది:

హర్నామ్‌సింగ్ సంపూరన్‌సింగ్ అను వ్యక్తి అమృతసర్‌లోని పరిఫ్ పురాలో కంపౌండరుగా ఉండేవాడు. పేదరికపు కలహాలవల్ల అతడు తన భార్య రంజిత్ కౌర్‌ను ఒకకుమారుని, ఒకకుమార్తెను కాల్చిచంపివేసి మరో కుమారునికి విషమిచ్చి తంపాడట. ఇది 1950 లో మార్చి 8న జరిగింది. ఈ నేరం జరిగినప్పుడు ఇంట్లో మరో కుమారుడు, కుమార్తె కూడా ఉన్నారు. వారు మాత్రం చావుకుండి తప్పించుకోగలిగారు. తర్వాత పిస్తోలుతో తనను కాల్చినప్పుడు గాయపడికూడా రంజిత్ కౌర్ ఎలాగో తలుపుతెరచి వారిరువురినీ పారిపొమ్మని పంపించివేసిందట.

ఈనేరం జరిగినతర్వాత హర్నామ్‌సింగ్‌ను పూరన్‌సింగ్ పరారీఅయ్యాడు 15సంవత్సరాలుఅతని ఆజాడ తెలియలేదు. కాని అతని బంధువు ఒకరు ఇప్పుడతడు బొంబాయిలో స్థిరపడినట్లు పనిచేస్తాడు. హర్నామ్‌సింగ్‌ను ప్రభుత్వం చేరస్థుడుగా ప్రకటించి దేశవ్యాప్తంగా ఎక్కడైనా నిర్బంధించడానికి అమృతసర్ పోలీసులు అన్ని ప్రదేశాలకూ సందేశాలు పంపారు.

అమృతసర్ పోలీసు విభాగానికి చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్ హర్నామ్‌సింగ్‌ను కావమరదితో సహా బొంబాయిచేరుకొని గుట్టుఅంతా దర్యాప్తు చేసి బొంబాయి పోలీసుల సహాయంతో నిన్న అతనిని అరెస్టు చేయగలిగాడు

హర్నామ్‌సింగ్ తన పేరుడా॥ కె.ఎస్. బేడీగా మార్చుకొని వైద్యవృత్తి చేసుకుంటున్నాడు గత 8 సంవత్సరాలుగా అవృత్తిలోనే అతడున్నాడట. అతడు మళ్ళీ పెళ్ళిచేసుకున్నాడు. ఇప్పుడాతనికి ఇరువురు సంతానం కూడా-హర్నామ్‌సింగ్ కావమరిది సర్దార్ నిరంజన్‌సింగు నిన్న అరెస్టయిన డా॥ బేడీని హర్నామ్‌సింగుగా గుర్తించాడు అప్పుడు పారిపోయిన అతనికుమారుడు ఇప్పుడు ఇండియను ఏర్‌ఫోర్స్‌లో ఉంటున్నాడు-కుమార్తెకు పెళ్ళి అయింది.

పాకిస్తాన్‌లో కొత్త బ్రిటిష్ హైకమీషనర్ నియామకం

లండన్, డిసెం 22

పాకిస్తానులో ఇప్పటి బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్ సర్ మాంటీ జేమ్స్ లండను కామన్వెల్త్ వ్యవహారాల కార్యాలయంలో డిప్యూటీ అండర్ సెక్రటరీగా నియమితులైనందున అతని స్థానంలో పాకిస్తానులో బ్రిటిష్ హైకమీషనర్‌గా వి. ఎస్. పికర్డు వి. ఎం. జి. నియమితుడయినాడు. పికర్డు వయస్సు 48 సంవత్సరాలు. 1950 నుంచి 1953 వరకూ న్యూఢిల్లీలో బ్రిటిష్ హైకమీషనలో పనిచేశాడు.

కత్తిపాలు, నెయ్యి, ఐస్‌క్రీమ్ అమ్మినందుకు జుర్మానాలు

హైదరాబాదు, డిసెంబరు 22

కత్తిపాలు అమ్మిన నేరంపై వెంటయ్యఅనే వ్యక్తికి సెకండ్ క్లాస్ మ్యాజిస్ట్రేటు శ్రీ సుబ్బారావు నేడు రూ30లను జుర్మానావిధించారు.

కత్తి నెయ్యి అమ్మిన నేరముపై రాములుకు బాలుగో నగర మ్యాజిస్ట్రేటు శ్రీ మహేశ్వరాయణ రు25 జుర్మానా విధించారు.

మైసూర్ కేఫ్‌కు పాలుసరఫరాచేసే గొల్ల నర్సింహకు కత్తిపాలు అమ్మినందుకు పై మ్యాజిస్ట్రేటుచే రు 150 జుర్మానా విధి చబడింది.

కత్తిఐస్‌క్రీము అమ్మిన నేరానికి శ్రీగిరాజాని రామలుసర్దార్ పాంజిత్ సింగ్, సర్దార్ హరిచందర్ సింగ్ రు100 చొప్పున జుర్మానా చెల్లించారు

నిజామాబాదు మునిసిపల్ అధికారి అసభ్యప్రవర్తనకు కార్మికుల నిరసన

నిజామాబాదు, డిసెంబరు 22

నిజామాబాదు మునిసిపల్ అధికారి అసభ్యంగాప్రవర్తించినందుకునిరసనగా మున్సిపాల్టీ కార్మికులు నేడు ఉరేగింపునులేవదీశారు. ఆ అధికారిపై తమ ఫిర్యాదులను వివరిస్తూ స్పెషల్ ఆఫీసరుకు కార్మికులు ఒక విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు.

భారత బ్యాంకుల సంఘం

బొంబాయి, డిసెంబర్ 22

భారత బ్యాంకుల సంఘ అధ్యక్షునిగా కృష్ణరాజ్ ఎం. డి. ధాకర్సే ఎన్నికయినారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీల ప్రగతి

ఉత్పత్తిరికార్డు స్థాపన

న్యూఢిల్లీ, డిసెంబరు 22

దేశంలో సహకార రంగములోని పంచదార ఫ్యాక్టరీలలో ఉత్పత్తి 1964-65లో మూడింట ఒక వంతు పెరిగింది. 50 సహకార చక్కెర ఫ్యాక్టరీలు దేశములోని మొత్తము ఉత్పత్తిలో పాలుగోవంతు పంచదార ఉత్పత్తిచేశాయి. దేశములో సమీక్షా సంవత్సరములో ఉత్పత్తి అయిన పంచదార 32.60 లక్షల టన్నులు. సహకార చక్కెర ఫ్యాక్టరీలు సమీక్షా సంవత్సరంలో పంచదార ఉత్పత్తి విషయములో కొత్త రికార్డును స్థాపించాయి. ఈ సంవత్సరం సహకార రంగంలో రెండు కొత్త ఫ్యాక్టరీలు నెలకొల్పబడ్డాయి. పంచదారఉత్పత్తి 1963-64లో రూపాయి 2.06లక్షల టన్నులు ఎక్కువ.

సహకార చక్కెర ఫ్యాక్టరీలు ముడి పంచదార ఉత్పత్తిలో విశేష ప్రాధ్యాన్యతనిస్తున్నాయి. ఈ పంచదార ఎగుమతివల్ల విదేశమారక ద్రవ్యము లభిస్తుంది.

అణు విభజనలో పాకిస్తాన్ సఫలత

కరాచి, డిసెంబరు 22

ఇస్లామాబాదులోని అటమిక్ రియాక్టరులో పైంటిస్టులు అణువును విభజించగలిగారని పాకిస్తాన్ అణుశక్తి కమిషన్ గత రాత్రి ప్రకటించింది నిన్న పాకిస్తాన్ కాలమానంప్రకారము సాయంత్రము 7-09 నిముషాలకు ఈ అణువిభజనలో కృతకృత్యులైనారు. దీనితో పాకిస్తాన్ అణు యుగంలో ప్రవేశించినట్లయింది.

నేటి ఉదయం స్వర్ణసింగ్ మాస్కో ప్రయాణం

న్యూఢిల్లీ, డిసెంబరు 22

నేడు రంగూన్‌నుండి తిరిగి వచ్చిన భారత విదేశ వ్యవహారాల మంత్రి స్వర్ణసింగ్ సోవియట్ ప్రభుత్వం ఆహ్వానాన్ని అనుసరించి రేపు ఉదయము మాస్కోకు వెళ్ళుతున్నారు. బహుశః తాము సోవియట్ అధికారులతో తాష్కెంట్ సమావేశాన్ని గూర్చి ప్రాథమిక చర్చలు జరుపవచ్చునారు. మాస్కోలో స్వర్ణసింగ్ మూడు రాత్రులు రోజులుంటారు. తాష్కెంట్ సమావేశానికయి నిర్దిష్టమైన ఎజెండా ఏదీ ఉండదని తాము భావిస్తున్నామన్నారు.

ప్రెసిడెంటు అయూబ్‌తో ప్రధాని శాస్త్రి తాష్కెంటులో జరిపే చర్చలకు భారత ప్రతినిధివర్గంలో ఎవరెవరు వెళ్ళాలింది దాదాపు నిర్ణయమైందని ప్రధానికాక రక్షణ మంత్రి తాము హోంశాఖ ప్రధాని సెక్రెటరియట్, రక్షణ, విదేశాంగ వ్యవహారాల మంత్రాంగాల నుండి పలువురు సీనియర్ అధికారులు ఈ ప్రతినిధి వర్గములో ఉంటారు.

అఖిలభారత విజ్ఞానశాస్త్ర అధ్యాపకుల సంఘం

పాట్నాలో రేపటినుండి వార్షిక సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22

అఖిల భారత విజ్ఞాన శాస్త్ర అధ్యాపక సంఘము వార్షిక సమావేశము పాట్నాలో 1965 డిసెంబర్ 24నుండి మూడు రోజులపాటు జరుగుతుంది. బీహారు ముఖ్యమంత్రి శ్రీ కె. యస్. సహాయ్ ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు. ప్రణాళికా రచనా సంఘము, విద్యాపరిశోధనలు, శిక్షణ వ్యవహారాల జాతీయ మండలి ప్రతినిధులూ, విదేశాలకు చెందిన ప్రముఖ విజ్ఞాన శాస్త్రజ్ఞులూ ఈ సమావేశానికి హాజరవుతారు. రష్యానుంచి ముగ్గురు విజ్ఞాన శాస్త్ర ప్రవీణులు వస్తారు.

భారతదేశంలోని వివిధ పాఠశాలలో గణిత, విజ్ఞాన శాస్త్రాల బోధన, పై ఉపన్యాసాలు తయారు చేసిన నివేదిక ఈ సమావేశంలో చర్చిస్తారు. ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత, హయ్యర్ సెకండరీ విద్యాస్థాయిలలో విజ్ఞాన శాస్త్ర బోధనను గురించిన అంశాలు కూడా అనివేదికలో ఉన్నాయి.

మహిళా విద్యా వ్యవహారాల సంఘం స్కాలర్ షిప్పు

న్యూఢిల్లీ, డిసెం 22

లండన్ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యాసంస్థలో ఉపాధ్యాయ శిక్షణకు సంబంధించి పట్టభద్రానంతర డిప్లొమా కోర్సు చదువుకోవలెనిమిత్తం లండన్‌లోని భారతీయ మహిళా విద్యావ్యవహారాలసంఘం ఇచ్చే స్కాలర్ షిప్పు నిమిత్తం మహిళలవద్ద నుంచి దరఖాస్తులు పంపుకోవలసిందిగా కోరుతూ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నేడొక ప్రకటనచేసింది. 1966 సెప్టెంబరునుంచి ఈకోర్సు ప్రారంభిస్తారు. ఈ స్కాలర్ షిప్పు ఒకసంవత్సరం పాటు ఉంటుంది. అభ్యర్థులు బి. ఏ. డిగ్రీపరీక్షలలో ప్రథమ శ్రేణిలో మాటికి 60 మార్కులతో ఉత్తీర్ణులై వుండాలి. ఉపాధ్యాయిని గా కనీసం మూడు సంవత్సరాల అనుభవం ఉండాలి

ఎ. పి. లోగి ఈసమావేశానికి అధ్యక్షత వహిస్తారు. దేశములోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చే ప్రతినిధులుగాక, కేంద్ర మంత్రిత్వశాఖలు, ప్రణాళికా రచనా సంఘము, విద్యాపరిశోధనలు, శిక్షణ వ్యవహారాల జాతీయ మండలి ప్రతినిధులూ, విదేశాలకు చెందిన ప్రముఖ విద్యావేత్తలూ ఈ సమావేశానికి హాజరవుతారు. రష్యానుంచి ముగ్గురు విజ్ఞాన శాస్త్ర ప్రవీణులు వస్తారు.

భారతదేశంలోని వివిధ పాఠశాలలో గణిత, విజ్ఞాన శాస్త్రాల బోధన, పై ఉపన్యాసాలు తయారు చేసిన నివేదిక ఈ సమావేశంలో చర్చిస్తారు. ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత, హయ్యర్ సెకండరీ విద్యాస్థాయిలలో విజ్ఞాన శాస్త్ర బోధనను గురించిన అంశాలు కూడా అనివేదికలో ఉన్నాయి.

రాకుమారి బానిస యువకుని ప్రేమించిన అసాధారణ శృంగార గాథ!

బానిస యువకుడు తన రాజ్యానికి స్వాతంత్ర్యం సాధించిన సాహస గాథ!!

నౌకా యుద్ధాలు, కత్తియుద్ధాలు, నృత్య విలాసాల ఉజ్జ్వల వినోద గాథ!!!

తా॥ ఎమ్. జి. రామచంద్రన్, సంతియాన్, అందాల నాట్యతార జయలలిత, ఎల్. విజయలక్ష్మి మొ॥

అశోక్ - హైదరాబాద్
నేటినుండి ఆదివారం వరకు రోజు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

అంజలి - సికింద్రాబాద్
నేటినుండి ఆదివారంవరకు రోజు 4 ఆటలు: ఉ॥ 10-30, 2-30, 6-00, 9-30

మరియు శ్రీనివాస్ - వరంగల్

ప్రజల కోర్కెపై తిరిగి రేపే ప్రారంభం

చిత్రాలయాస్ శ్రీధర్ వారి:

దిల్-ఏక్-మందిర్

(కొత్త రాగి)

ఆషా టాకీస్

పాలిగుండ, హైదరాబాద్

ప్రేక్షకుల కోర్కెపై

రేపు సా॥ 2-30 కు పునః ప్రారంభం

రాజశ్రీ ప్రొడక్షన్స్:

జయం మనదే

(కొత్త ప్రింటు) (తెలుగు)

తా॥ ఎన్.టి. రామారావు, అంజలి, రేలంగి, ఆర్. నాగేశ్వరరావు, జానకి.

దర్శకత్వం: టి. వి. ప్రకాశరావు

సంగీతం: ఘంటసాల

అలంకార్-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

Edited printed and published by N. Northam Reddy M. A. for the Golkonda Publications Ltd. Golkonda Printing Press Hyderabad A.P.